WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com


# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి సంపుటి : 12 సంచిక : 284 శుక్రవారం 13-2-2026 పేజీలు : 4 వెల : 5-00


# ఎక్కడ చూసినా.. అవినీతి అక్రమ నిర్మాణాలే..

**● నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**

**● ఫిర్యాదులకూ స్పందించని సెక్షన్ అధికారి**

**● ఇష్టానుసారంగా నిర్మాణాలు, రెచ్చిపోతున్న నిర్మాణదారులు**

**● ఇలాగైతే భవిష్యత్ తరాలకు తప్పని ముప్పు**

**● బల్దియా బాస్ చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు**

కుత్బుల్లాపూర్, నవతరం: అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అందినకాడికి దండుకుంటూ.. కేవలం నోటీసుల పేరుతో కాలాయాపన చేస్తున్నారు. అనుమతుల్లేని బహుళ అంతస్తుల భవన నిర్మాణాలను నియంత్రించాల్సింది పోయి అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనేది జగమెరిగిన సత్యం. జగద్గిరిగుట్ట, కైలాస్ హిల్స్, దేవేందర్ నగర్, కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ, మహదేవపురం, గాజులరామారం విలేజ్.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి భాగోతం అంతా ఇంతా కాదు. అక్రమ నిర్మాణాలపై 'మై జీహెచ్ఎంసీ యాప్, ప్రజావాణి, సోషల్ మీడియా (ఎక్స్)' వేదికగా స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేసినా, కూతవేటు దూరంలో కుత్బుల్లాపూర్ జోన్, గాజులరామారం సర్కిల్ -- 57, డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఉన్నప్పటికీ తమకేమీ తెలియదన్నట్టు కండ్లు మూసుకుని విధులు నిర్వహిస్తున్నారు స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇదే విషయమై టౌన్ ప్లానింగ్ అసిస్టంట్ సిటీ ప్లానర్ ను వివరణ కోరగా.. 'మీరు ఫిర్యాదు చేయండి మేము చూస్తాం, సెక్షన్ అధికారి మాకూ అంతుచిక్కకుండా ఉన్నారు. ఆయన ఇష్టానుసారం చేసుకుంటూ పోతున్నారు' అంటూ ముకేష్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీన్ని బట్టే అర్థం అవుతుంది 'దీపం ఉన్నప్పుడే చక్కబెట్టుకోవాలన్న సామెత సదరు సెక్షన్ అధికారి ఫాలో అవుతున్నారని..' అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు ఇక్కడ కొన్ని ఉన్నాయి. కైసర్ నగర్ లో నివాసాల మధ్య వెలిసిన ఎలాంటి అనుమతుల్లేని కమర్షియల్ షెడ్డుపై స్థానికులు ఎన్నో ఫిర్యాదులు చేశారు. అయినా కింది స్థాయి సిబ్బంది, సెక్షన్ అధికారి, అప్పటి డీసీ మల్లారెడ్డి కలిసి అందినకాడికి దండుకుని.. నోటీసులు పంపాం.. చర్యల తీసుకుంటాం అంటూ ఉత్తుత్తి మాటలు చెప్పి ఇప్పటికీ అలాగే వదిలేశారు. అంటే ఇక్కడ లక్ష్మీ దేవి కటాక్షం కలిగిందన్నమాట. 'ద్వారక నగర్ కమాన్ లోపల మెయిన్ రోడ్డుకు ఆనుకుని వెలిసిన నాలుగు కమర్షియల్ శెట్టర్ల నిర్మాణం, గాజులరామారం రాంకీ మార్వెల్ ముందు రఫీ నిర్మించిన సెల్లార్ ప్లస్ పూర్తి కమర్షియల్ బహుళ అంతస్తుల భవన నిర్మాణం'. ఇలా చెప్పుకుంటూ పోతే వీరి అవినీతికి కేరాఫ్ గా మిగిలిన అక్రమ కట్టడాలు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తాయి. వీటిపై ఎన్నో వార్తా కథనాలు, ఎన్నో ఫిర్యాదులు.. అయినా ఇప్పటికీ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ లు అంటూ కాలాయాపన చేస్తున్నారే తప్ప చర్యలు మాత్రం శూన్యంగానే మిగిలిపోయాయి. తాజాగా, మహదేవపురం ఫేజ్ -- 3 నవీన్ వైన్స్ పక్కనే వెలుస్తున్న కొన్ని నిర్మాణాలకు కనీసం సెట్ బ్యాక్ లు లేవు కదా, కనీసం అధికారులు చర్యలు తీసుకుంటారనే భయం కూడా లేకుండా పోయింది. అందుకు మళ్ళీ 'లక్ష్మీదేవి కరుణా కకటాక్షమే' నంటున్నారు స్థానిక ప్రజలు. బంగారు తెలంగాణాలో ఎంతో కొంత చర్యలు తీసుకున్న స్పెషల్ టాస్ ఫోర్స్ అండ్ డిమాలిషన్ స్క్వాడ్ ప్రజాపాలనలో ఎక్కడా కనిపించిన దాఖలాలు లేవు. ఇదంతా కూడా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులకు పూర్తి వరంగా మారింది. డీసీ నుండి ఏసీపీ, సెక్షన్ అధికారి, న్యాక్ ఇంజనీర్, చైన్మెన్ వరకు 'ఎవరికి వారే.. యమునా తీరే..' అన్నట్టు సమన్వయ లోపం, గ్రూపుల కారణంగా ఆమ్యామ్యాలకు అలవాటుపడిన కొందరు అవినీతి అధికారుల కారణంగా పూర్తి వ్యవస్థ, రేవంత్ సర్కార్ కే చెడ్డపేరు తెచ్చేలా ఉంది యవ్వారం.


## జగద్గిరిగుట్ట వార్డులోనూ అదే చరిత్ర


కుత్బుల్లాపూర్ జోన్ జగద్గిరిగుట్ట వార్డులోనూ ఇదే విధానం కొనసాగుతుంది. శిరిడీ హిల్స్, మైసమ్మ నగర్, భూదేవి హిల్స్ లో సైతం అనుమతుల్లేని, అంతులేని బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దేవమ్మ బస్తీ, మగ్దూం నగర్, శ్రీనివాస నగర్, ఇలా ప్రతీ కాలనీలో అనుమతులకు (టీజీ బీ పాస్) విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయే తప్ప.. ఏ ఒక్క నిర్మాణదారుడు చట్టానికి లోబడి, చట్టాలను అనుసరించి నిర్మాణాలు చేయటం లేదు అందుకు ప్రధాన కారణం.. 'రాజకీయ ఎత్తుగడలు, అవినీతి అధికారుల కక్కుర్తి తనం. తమనెవరూ ఏం చేయలేరన్న అతి తనం' అందుకు ఇక్కడ వెలుస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాలే నిదర్శనం. శ్రీనివాస్ నగర్ చివరి బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి.. హై టెన్షన్ తీగల కింద వెలుస్తున్న రెండు అంతస్తుల భవన నిర్మాణం, జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు కరెంటు పోల్ తొలగించి అయిదు ఫీట్ల రోడ్డును ఆక్రమించి వెలుస్తున్న అయిదు అంతస్తుల జీరో పర్మిషన్ భవన నిర్మాణం, శిరిడీ హిల్స్ లో పిండి గిర్ని పక్కనే జీరో పర్మిషన్ తో ఆరు అంతస్తుల భవన నిర్మాణం, పక్క గల్లీలో మరో నిర్మాణం.. జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ పక్కనే నాలుగు అంతస్తుల కమర్షియల్ భవన నిర్మాణం. ఇలా ఎక్కడ చూసినా ప్రజాపాలనలో అవినీతి రాజ్యమేలుతుంది. ఇకనైనా బల్దియా కమిషనర్ కల్పించుకుని కుత్బుల్లాపూర్ జోన్ జగద్గిరిగుట్ట వార్డు, గాజులరామారం వార్డు పరిధి టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతి పసిగట్టి, విచారణ చేపట్టి, ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.











దేవేందర్ నగర్ చౌరస్తా లో భారీ కమర్శియల్ జీరో పర్మిషన్ భవన నిర్మాణం



రావి నారాయణ రెడ్డి నగర్, రోడ్ నంబర్ 3 లో వెలిసిన జీరో పర్మిషన్ ఆరంతస్థుల భవన నిర్మాణం



రోడమేస్త్రి నగర్ - బేకరీ గడ్డ మసీదు సమీపంలో నాలుగంతస్థుల జీరో పర్మిషన్ భవన నిర్మాణం



జగద్గిరిగుట్ట వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు భారీ అక్రమ నిర్మాణం - ప్రజావాణిలో ఫిర్యాదులు సైతం బుట్టదాఖలు



శిరిడీ హిల్స్ రోడ్ నంబర్ 18లో వెలుస్తున్న భారీ అక్రమ నిర్మాణం

# కోన ఊపిరిలో ఉన్న బాలుడికి ఊపిరి పోసిన వైద్యులు

- బాలుడికి కొండంత అండగా నిలిచిన
- భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు
- కేవలం ఒక గ్రాము రక్తం తో ఉన్న బాలుడి కి గోల్డెన్ హౌర్ లో చికిత్స చేసి ఊపిరి పోసిన వైద్యులు
- తన కార్యాలయానికి బాలుడితో పాటు చికిత్స చేసిన వైద్యులను పిలిపించి ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం, ఫిబ్రవరి 12, నవతరం: చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన ఒక గిరిజన బాలుడు కోన ఊపిరి తో మృత్యుతో పోరాడి క్షేమంగా ఇంటికి చేరిన ఘటన భద్రాచలం ఏరియా ఆసుపత్రి లో చోటుచేసుకుంది. వారం పాటు చికిత్స అందించిన అనంతరం సురక్షితంగా వైద్యులు ఆసుపత్రి నుండి నేడు డిస్చార్జ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే... ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కిష్టారం గ్రామానికి చెందిన రెండున్నర సంవత్సరాల మల్లం నరేష్ అనే బాలుడు కి తీవ్రమైన ఆయాసం, పొట్ట ఉబ్బడం , వొళ్ళంతా మచ్చలు, జ్వరం, తీవ్ర బలహీనత తో ఈ నెల ఐదవ తారీఖున భద్రాచలం ఆసుపత్రి లో చేరాడు. ఆ బాలుడిని పరీక్షించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి బాలుడికి తీవ్ర రక్తహీనత ఉందని గమనించి రక్త పరీక్షలు నిర్వహించగా కేవలం ఒక గ్రామం కంటే కూడా తక్కువ శాతం రక్తం ఉందని , రక్ష పరీక్షలకు సైతం రక్తం నరాల నుండి తీసే అవకాశం లేదని తెలిపారు. సహజంగా ప్రతి ఒక్కరికి రక్తం పది నుండి పద్నాలుగు గ్రాములు ఉండాలి. కానీ ఈ బాలుడికి కేవలం ఒక గ్రాము కంటే తక్కువ రక్తం మాత్రమే ఉన్న విషయం తెలుసుకొని వైద్యులు విస్తుపోయారు. గోల్డెన్ హౌర్ లో ఎటువంటి ఆలస్యం చేయకుండా బాలుడిని ఇతర ఆసుపత్రులకు తరలించి ఉన్న సమయాన్ని వృథా చేయకుండా వెంటనే చికిత్స ప్రారంభించారు. సరిపడా అన్ని రకాల నాణ్యమైన చికిత్స అందించి రక్త శాతాన్ని ఒక గ్రాము నుండి 8 గ్రాములకు పెంచి అతడి ప్రాణాలు కాపాడారు.

సహజంగా ఇటువంటి క్లిష్టమైన వ్యాధులకు హైదరాబాద్ లోని నిలోఫర్ లాంటి పెద్ద ఆసుపత్రులు, లేదా పెద్ద కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులలో చికిత్స అందిస్తారు. కానీ భద్రాచలం ఆసుపత్రి వైద్యులు ఆ బాలుడి కుటుంబ నిస్సహాయత ని గుర్తించి ఎంతో నిబద్ధత తో అతని ప్రాణాలు నిలపెట్టారు. డి సి హెచ్ ఎస్ రవిబాబు ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బాలుడిని, చికిత్స చేసిన వైద్య బృందాన్ని పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల ప్రజలకు అందులోనూ ముఖ్యంగా గిరిజనులకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఒక సంజీవని గా పనిచేస్తుందని. క్లిష్టమైన రోగాలకు సైతం కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి సిబ్బంది ఎంతో నేర్పుతో చికిత్స అందిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని ఆయన సిబ్బంది సేవలను కొనియాడారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ నేతృత్వంలో భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది విశేష సేవలు అందిస్తున్నారనీ,భద్రాచలం ఆసుపత్రికి ఎటువంటి అవసరాలున్నా కూడా తన వంతు సహకారం అన్ని రకాలుగా ఉంటుందని తెలిపారు. చికిత్స చేసిన బృందం లో డా.రాజశేఖర్ రెడ్డి,డా.క్రాప విజయ్ మరియు హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డ్ నర్సింగ్ సిబ్బంది ఉన్నారు. తల్లి లేని ఆ బాలుడికి ఆరేళ్ల అక్క ఒక్క తల్లి లాగా అక్కున చేర్చిన విషయం తెలుసుకొని ఆ అక్క తమ్ముళ్ళని జిల్లా కలెక్టర్ ఆప్యాయతగా పలకరించి భరోసా కల్పించారు.పలు బలవర్ధక పోషక పదార్థాలను ఇచ్చి పంపించారు.

# ఓటమి భయంతో ఓటర్లపై హస్తం అభ్యర్థి పంజా

- అర్ధరాత్రి ఏఎస్ఆర్ కాలనీలో మింద హరిబాబు హల్‌చల్
- అధికార మధమా? ఓటమి క్రోధమా? హరిబాబు అరాచకం
- ఇచ్చిన పైసలు, కుక్కర్లు వెనక్కివ్వాలంటూ బరితెగింపు
- పార్టీ పరువుకు భంగం





అశ్వారావుపేట (నవతరం ప్రతినిధి):
రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న అహంకారమో.. లేక ఓటమి ఖాయమని తేలిపోవడంతో వచ్చిన ఆక్రోశమో తెలియదు కానీ, అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ అభ్యర్థి మిండా హరిబాబు చేసిన వీధి రౌడీయిజం ఇప్పుడు నియోజకవర్గంలో సంచలనంగా మారింది. ఎన్నికల ప్రక్రియ ముగిసిన కొద్దిసేపటికే తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిన ఈ 'వసూల్ రాజా', అర్ధరాత్రి వేళ సామాన్య ఓటర్ల ఇళ్లపై పడి చేసిన హంగామా ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా మారింది.

ఏం జరిగింది?: ఓటు వేయలేదని రిటర్న్ గిఫ్ట్ వేధింపులు.

అశ్వరావుపేట మున్సిపాలిటీ 10వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మింద హరిబాబు, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీగా ఖర్చు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో ఓటుకు 2500 రూపాయల నగదు మరియు ప్రెజర్ కుక్కర్లను ఎరగా వేశారు. అయితే, గురువారం రాత్రి పోలింగ్ ముగిసిన తర్వాత సమీక్షించుకున్న హరిబాబుకు, 10వ వార్డు ఓటర్లు తనను తిరస్కరించారని, తన ఓటమి తథ్యమని అర్థమైంది.

దీంతో విచక్షణ కోల్పోయిన ఆయన, రాత్రి 11 గంటల సమయంలో తన అనుచరులతో కలిసి ఏఎస్ఆర్ కాలనీలోకి ప్రవేశించారు. నిద్రిస్తున్న ఓటర్ల ఇళ్ల తలుపులు తడుతూ.. "నా పైసలు నాకు ఇచ్చేయండి.. నేను ఇచ్చిన కుక్కర్లు వెనక్కి ఇచ్చేయండి" అంటూ దౌర్జన్యానికి దిగారు. మహిళలు, వృద్ధులు అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేశారు. అధికార పార్టీ అభ్యర్థి కావడంతో పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తారనే ధీమా ఆయన మాటల్లో స్పష్టంగా కనిపించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చట్టం ఏం చెబుతోంది?

ఒక అభ్యర్థి ఓటర్లకు ప్రలోభాలు పెట్టడమే నేరమైతే, ఇచ్చిన వాటిని వెనక్కివ్వాలని బెదిరించడం అంతకంటే పెద్ద నేరం. చట్టప్రకారం ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది:

ఐపీసీ 171 బి & 171 సి: ఎన్నికల్లో లంచం ఇవ్వడం, ఓటర్లపై అక్రమ ఒత్తిడి తేవడం కింద ఏడాది జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951: ఇలాంటి 'అవినీతి పద్ధతులు'రుజువైతే, ఆ అభ్యర్థి ఒకవేళ గెలిచినా ఆయన ఎన్నిక రద్దవుతుంది. భవిష్యత్తులో పోటీ చేయకుండా అనర్హత వేటు పడే అవకాశం ఉంది.

ఐపిసి 506: అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి బెదిరించినందుకు 'నేరపూరిత బెదిరింపు' కింద కేసు నమోదు చేయవచ్చు.

అధికార పార్టీ ముసుగులో ఇలాంటి అరాచకాలు సాగడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోంది. ఓటును కొనుగోలు చేయడం ప్రజాస్వామ్యానికే అవమానం. ఒక అభ్యర్థి ఓటమిని హుందాగా స్వీకరించాల్సింది పోయి, రౌడీ మూకల్లా ఇళ్లపై పడి వసూళ్లకు దిగడం అశ్వరావుపేట రాజకీయ చరిత్రలో ఒక నల్లని రోజు. అధికార పార్టీ అయినా హస్తం గుర్తు తరపున పోటీ చేసిన హరిబాబు ఈ విధంగా ప్రవర్తించడంపై కాంగ్రెస్ నేతలు కొందరు అతనిపై మండిపడుతున్నారు.అధికార యంత్రాంగం ఈ ఘటనపై వెంటనే స్పందించి, బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు అభ్యర్థిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఓట్ల లెక్కింపు బందోబస్తు కు 350 మంది పోలీసులు

- ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 163 బీఎన్ఎస్ఎస్ నిషేద ఆజ్ఞలు అమలు. (144 సెక్షన్ అమలు)
- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేదం
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా




సూర్యాపేట, నవతరం: మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 350 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిషిద్ధ ఆజ్ఞలు అమలులో ఉంటాయి అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామని అన్నారు. ఈ యొక్క 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ రేపు ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 4400 మందికి పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



హైదరాబాద్, నవతరం: గురువారం సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, గృహనిర్మాణం & ఐ అండ్ పిఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సి.పి.ఆర్.ఓ డాక్టర్ జి. మల్సూర్ లతో అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్ట్ సంఘాలతో సంప్రదించిన తర్వాత, ప్రక్రియను మరింత పారదర్శకంగా మరియు సమగ్రంగా చేయడానికి జిఓ 103 జారీ చేయబడింది (జిఓ 252ను సవరిస్తోంది). సవరించిన నిబంధనల ప్రకారం... ప్రింట్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియాలో 44,706 అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయి – గతంలో 23,000 నుండి. వీటిలో, 16,056 రాష్ట్ర & జిల్లా స్థాయికి, 28,650 నియోజకవర్గ & మండల స్థాయికి సవరించారు. అక్రిడిటేషన్ అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమైన మీడియా నిపుణుల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

# ఏఐ వాడి వీడియోలు షేర్ చేశారు




కరీంనగర్ హనీ ట్రాప్ దంపతుల సెన్సేషనల్ స్టేట్మెంట్

కరీంనగర్, నవతరం: కరీంనగర్‌లో అనేక మందికి సంబంధించిన వ్యక్తిగత వీడియోల కేసులో అరెస్టైన దంపతులు ఇటీవల జైలు నుంచి విడుదలయ్యారు. విడుదల అనంతరం ఒక న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు సంబంధం లేని వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించి, తమపై తప్పుడు ప్రచారం చేశారని వారు వాదించారు. ఈ కేసులో నిజాలు వెలుగులోకి రావాల్సి ఉందని, తాము నిర్దోషులమని పేర్కొన్నారు. ఇక ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ మొదలైంది. ఒకవైపు ఏఐ టెక్నాలజీ దుర్వినియోగం చేసే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతుండగా, మరోవైపు ఈ కేసులో అసలు నిజం ఏమిటన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

# ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలి

● ప్రజా ఆకాంక్షలు నెరవేర్చేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలి

● రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్ రంజన్




హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నవతరం): ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ అనంతరం తొలి సాధారణ స్టాండింగ్ కమిటీ గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మొట్టమొదటి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మూడు ఎజెండా అంశాలపై చర్చించారు. కోర్ అర్బన్ రీజియన్ పునర్వ్యవస్థీకరణ, సైబరాబాద్, మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్‌గా మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగింపు. ప్రతి కార్పొరేషన్‌కు ప్రత్యేక కార్పొరేట్ హోదా, చట్టబద్ధ హక్కులు, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు సిబ్బంది కేటాయింపు, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు తలా రూ.500 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపు వంటి మూడు ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. అనంతరం పారిశుద్ధ్యశీ, ఘన వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డు లు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటర్ లాగింగ్ పాయింట్ లు, పరిష్కారం, మౌలిక సదుపాయాలు, కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు సిబ్బంది కేటాయింపు, నా=ఞూ,నాచీఞూ, ఎ -- సిటీ, మాన్ సూన్ సన్నద్ధత, వీధి లైట్ల పనితీరు, పబ్లిక్ గ్రీవెన్స్ రెస్పాన్స్ మెకానిజం, రోడ్ సెఫ్టీ డ్రైవ్ వంటి పనుల పురోగతి పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి కి వివరించారు. అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ కమిషనర్ , అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులకు నగరంలో పౌర సేవలను మరింత మెరుగుపరిచేందుకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ ల నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు లభించిన గొప్ప అవకాశంగా అధికారులు భావించాలని చెప్పారు. ప్రజలకు మరింత చేరువుగా అందుబాటులో ఉంటూ వేగంగా సేవలందించే ఉద్దేశంతో ప్రభుత్వం జోనల్ లను పునర్వ్యవస్థీకరించిందన్నారు. చిత్తశుద్ధి , అంకితభావంతో పనిచేస్తూ ఆరు నెలల్లో ఈ వ్యవస్థను పటిష్టం చేస్తూ ఎన్నడూ చేయలేని విధంగా ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా ప్రభావంతంగా పని చేయాలన్నారు. సర్కిల్ , వార్డుల లో క్షేత్ర స్థాయిలో అర్బన్ గవర్నెన్స్ లో అమేజింగ్ చేంజ్ తీసుకురావాలి అన్నారు. రానున్న 6 నెలలు వర్కింగ్ సీజన్ కావున నా=ఞూ, నాచీఞూ, ఎ -- సిటీ పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నగరంలో గుంతలు లేకుండా, స్ట్రీట్ లైట్ లు వెలిగేలా చూడాలన్నారు.

## సీజీజీ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్

జీహెచ్ఎంసీ మూడు కార్పొరేషన్ గా పునర్వ్యవస్థీకరణ అయిన నేపథ్యంలో అస్సెట్, లయబిలిటీ లు, మ్యాన్ పవర్ ను తార్కికంగా మూడు కార్పొరేషన్ లకు కేటాయించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. కేటాయింపులు, ఒప్పందాలు వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా స్టడీ చేసి శాస్త్రీయంగా కేటాయింపులు వచ్చే 10 రోజుల్లో టాస్క్ ఫోర్స్ చేయనుందని తెలిపారు.

## ఇన్ స్టంట్ రిజల్ట్స్.... విజిబుల్ ఇంపాక్ట్

ఐటీ సహా కొన్ని శాఖల్లో మంచి పనితీరు కనబరిచిన ఫలితాలు రావాలంటే కొంత కాలం వేచి చూడాల్సి వస్తుందన్నారు. కార్పొరేషన్ లో చక్కగా పనిచేస్తే చాలా మట్టుకు ఇన్ స్టంట్ రిజల్ట్స్.... విజిబుల్ ఇంపాక్ట్ ఉంటుందన్నారు. అర్బన్ గవర్నెన్స్ లో మార్పు తెచ్చేందుకు ఆరు నెలలు సమయం సరిపోతుందనీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్యూర్ ఏరియాలో సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రభుత్వ సహకారంతో పాటు మీకు కమిషనర్ ఆర్ వి కర్ణన్ నేతృత్వంలో గుడ్ లీడర్ షిప్ ఉంది. క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు అంకితభావంతో కృషి చేయండనీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యదర్శి తెలిపారు.

## కమిషనర్ కర్ణన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్

జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ స్ట్రాంగ్ పర్సన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్ అంటూ కమిషనర్ కర్ణన్ ... రిజల్ట్ ఓరియెంటెడ్ పర్సన్ మెచ్చుకున్నారు. ఆరోగ్య శాఖ ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ గా ఒత్తిళ్లను ఆహార పదార్థాల కల్తీ కట్టడికి తీసుకున్న చర్యలు మనం చూసాం. ఖమ్మం సహా పలు జిల్లాల కలెక్టర్ గా పనిచేస్తూ తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ గా సంవత్సర కాలంగా పనిచేస్తూ జిహెచ్ఎంసి లో పురపాలికల విలీనం, పునర్వ్యవస్థీకరణ, మూడు కార్పొరేషన్ల ఏర్పాటు వంటి క్లిష్ట అంశాలను తనదైన నేర్పుతో సులభంగా చేశారు. గుడ్ ఆఫీసర్ కర్ణన్ నేతృతంలో మంచి ఫలితాలను సాధించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు.

## పారిశుద్ధ్య పోటీలు... చేంజ్ మేకర్ లకు ఆర్థిక ప్రోత్సాహకాలు

పారిశుద్ధ్యం మరింత మెరుగుపరిచేందుకు మూడు కార్పొరేషన్ల కు పారిశుద్ధ్యం అంశంలో పోటీలను నిర్వహించనున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. గార్బేజి వల్నరబుల్ పాయింట్ లేని వార్డులు, సర్కిల్, కార్పొరేషన్లను తీర్చిదిద్దిన అధికారులకు ప్రశంస పత్రాలు , ఆర్థిక నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అంశాల్లో క్రియాశీలక భాగస్వామ్యమైన కార్పొరేటర్లు, ఎన్జీవోలు, అధికారులు, వ్యక్తులకు కూడా ప్రశంస పత్రాలు అందిస్తామన్నారు. సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు కే ఏ మంగతాయారు, కే సత్యనారాయణ, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, ప్రియాంక అల, ఎన్ రవి కిరణ్, ఎస్ శ్రీనివాసరెడ్డి , జి ముకుంద రెడ్డి , చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ సిసిపికే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**– టి. వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, 9849536810**


# ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలి

- ప్రజా ఆకాంక్షలు నెరవేర్చేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలి
-రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్ రంజన్






హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నవతరం): ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ అనంతరం తొలి సాధారణ స్టాండింగ్ కమిటీ గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మొట్టమొదటి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మూడు ఎజెండా అంశాలపై చర్చించారు. కోర్ అర్బన్ రీజియన్ పునర్వ్యవస్థీకరణ, సైబరాబాద్, మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్‌గా మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగింపు. ప్రతి కార్పొరేషన్‌కు ప్రత్యేక కార్పొరేట్ హోదా, చట్టబద్ధ హక్కులు, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు సిబ్బంది కేటాయింపు, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు తలా రూ.500 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపు వంటి మూడు ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. అనంతరం పారిశుద్ధ్యశీ, ఘన వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డు లు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటర్ లాగింగ్ పాయింట్ లు, పరిష్కారం, మౌలిక సదుపాయాలు, కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు సిబ్బంది కేటాయింపు, నా=ఞూ,నాచీఞూ, ఎ -- సిటీ, మాన్ సూన్ సన్నద్ధత, వీధి లైట్ల పనితీరు, పబ్లిక్ గ్రీవెన్స్ రెస్పాన్స్ మెకానిజం, రోడ్ సెఫ్టీ డ్రైవ్ వంటి పనుల పురోగతి పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి కి వివరించారు. అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ కమిషనర్ , అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులకు నగరంలో పౌర సేవలను మరింత మెరుగుపరిచేందుకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ ల నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు లభించిన గొప్ప అవకాశంగా అధికారులు భావించాలని చెప్పారు. ప్రజలకు మరింత చేరువుగా అందుబాటులో ఉంటూ వేగంగా సేవలందించే ఉద్దేశంతో ప్రభుత్వం జోనల్ లను పునర్వ్యవస్థీకరించిందన్నారు. చిత్తశుద్ధి , అంకితభావంతో పనిచేస్తూ ఆరు నెలల్లో ఈ వ్యవస్థను పటిష్టం చేస్తూ ఎన్నడూ చేయలేని విధంగా ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా ప్రభావంతంగా పని చేయాలన్నారు. సర్కిల్ , వార్డుల లో క్షేత్ర స్థాయిలో అర్బన్ గవర్నెన్స్ లో అమేజింగ్ చేంజ్ తీసుకురావాలి అన్నారు. రానున్న 6 నెలలు వర్కింగ్ సీజన్ కావున నా=ఞూ, నాచీఞూ, ఎ -- సిటీ పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నగరంలో గుంతలు లేకుండా, స్ట్రీట్ లైట్ లు వెలిగేలా చూడాలన్నారు.

సీజీజీ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్

జీహెచ్ఎంసీ మూడు కార్పొరేషన్ గా పునర్వ్యవస్థీకరణ అయిన నేపథ్యంలో అస్సెట్, లయబిలిటీ లు, మ్యాన్ పవర్ ను తార్కికంగా మూడు కార్పొరేషన్ లకు కేటాయించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. కేటాయింపులు, ఒప్పందాలు వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా స్టడీ చేసి శాస్త్రీయంగా కేటాయింపులు వచ్చే 10 రోజుల్లో టాస్క్ ఫోర్స్ చేయనుందని తెలిపారు.


# రసరమ్యం పోతన భాగవతం

శ్రీమద్భాగవతాన్ని ఆంధ్రీకరించిన పోతన రామచంద్రుని అంకితమిచ్చి ఆయన విగ్రహం పాదాలవద్ద ఉంచారు. అలా చాలాకాలం ఉండిపోయింది.ఆయన కుమారుడి శిష్యులు దాన్ని గుర్తించి లోకానికి చాటారు.ఆయన భాగవతంలో రసరమ్యంగా పద్యాలను రచించి తెలుగువారిని మోక్షోన్మఖులను చేసారు. ఏకశిలానగర సమీపంలో బ్రహ్మణ కుటుంబంలో పుట్టిన బమ్మెర పోతరాజు సహజపండితుడు. రైతు కూడా. తనకున్న మడచెక్క(పొలం)ను స్వయంగా దున్నుకుని పంట వేసుకుని సంసారం నడిపేవాడు.ఒకసారి పొలం సమీపంలోని గోదావరి నదిలో స్నానం చేసి ఇసుక దిమ్మె మీద కూర్చుని ధ్యానం చేస్తున్నాడు.అప్పుడు లీలామాత్రంగా శ్రీరామచంద్రుడు ఆయనకు దర్శనమిచ్చాడు. ఓ! పోతనా నిన్ను ఉద్ధరించడానికి వచ్చాను. నీవు భాగవతాన్ని ఆంధ్రీకరించు అని ఆదేశించాడు. అంత పోతన ఆనందభరితుడై రచనకు పూనుకున్నాడు.

'పలికెడిది భాగవతమట
పలికించువిభుడు రామభద్రుడట
నే పలికిన భవహరమగునట
పలికెదవేరుండ గాథ పలుకగనేల '

భాగవతాన్ని రాసేది నేనుకాదు,రామభద్రుడు నానోట పలికిస్తున్నాడు.ఎన్నోజన్మలనుంచి చేసిన పాపాలపరిహారానికి నాకీ అవకాశం ఇచ్చాడు.అలాంటి స్థితిలో నేను వేరొకరి గాథను నా నోటితో పలకనేల' అని పోతన పారవశ్యంతో భాగవత కావ్యరచనలో రాసుకున్నాడు.

'చేతులారంగ శివుని బూజింపడేని,
నోరు నొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని,
గలుగ నేటికి దల్లుల కడుపు జేటు"

మరో శ్లోకంలో శివకేశవులు ఒకటేనని శివుని పూజ చేయని చేతులు ఉండి ఫలితమేమి, హరిని కీర్తించని నోరు ఉండి లాభమేమి.సత్యం,దయలేనివాడు, పరమాత్మ ను తలవని నిర్భాగ్య జీవి కోట్లాదిజన్మలుగా ఈ తల్లుల కడుపుచీల్చుకుని పుట్టడం ప్రసవవేదనలో మరణవేదన కలిగించటం మినహా ఉపయోగమేల అలాంటివారు పుట్టనేలా గిట్టనేల' అని పోతన అన్నారు.అంటే పరమాత్మను తలవని మనిషి పుట్టినా,గిట్టినా ఒకటేనని పరోక్షంగా పోతన చెప్పారు. అ తరువాత సరస్వతీ దేవి కటాక్షించాలని'శారద నీరదేంద్రు ఘనసార'అనే పద్యంలో ప్రార్ధించారు.
ఆ తరువాత భాగవతంలో తొలి పద్యంగా..
'శ్రీకైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్' తో ప్రారంభించి పద్యంలో 'మహానందాంగనా ఢింభకున్' అనే పదం వాడాడు.ఆ ఈశ్వరునిలో నా తేజస్సు కలిసి మరోజన్మలేకుండా కైవల్యం ఇచ్చే దైవానికి నమస్కరిస్తున్నాను.అలాగే భక్తులను రక్షించేవాడు,దానవుడు నిగ్రహించేవాడు, ప్రపంచాన్ని పాలించి,దుష్టశిక్షణ ద్వారా లయం చేసే ఆ సర్వేశ్వరుడికి ప్రమాణాలన్నారు.అలాగే నందుడు భార్య యశోదమ్మ ముద్దులకుమారుడికీ నమస్కరిస్తున్నానన్నాడు.
ఇక్కడ పోతన కృష్ణుడు అనకుండా 'మహానందానంగనా ఢింభకున్' అనడం ఆయన రచనావైశిష్ట్యానికి నిదర్శనం.ఇక్కడ మరో అర్ధంలో మహానందం ఇచ్చే మూలపుటమ్మ కుమారుడికి శరణమనన్నారు.
పోతన భాగవతం రాసేనాటికి ఆయనపై విపరీతమైన ఒత్తిడి ఉండేది. భాగవతాన్ని తమకు అంకితమివ్వాలని రాజులు,మహారాజులు ఆయనపై ఒత్తిడి తెచ్చారు. ఒకరోజు రాత్రి ఆయనకు గజ్జల సవ్వడి వినిపించింది.ఆయన ఉలిక్కిపడి లేచాడు. చీకటిలో ఆయనకు ఒక స్త్రీ ఏడుస్తూ కనిపించింది.ఆమె కంటినున్న కాటుక కరిగి కన్నీళ్లు కుచద్వయాలపై పడుతున్నాయి.ఆమె సరస్వతీ మాతగా గుర్తించారు.

వెంటనే అమ్మా! ఎందుకీ కన్నీళ్లు నా భాగవతం అమ్ముకుంటాననా,అది నాది కాదు.రామభద్రుడిది అన్నారు.అంతేకాదు నేను బంగారునాణేలకోసం, అగ్రహారాలకోసం భాగవతాన్ని అమ్ముకోను. రామచంద్రుడు రాయించిన కావ్యాన్ని ఈ మానవాధములకు ఎలా అంకితమిస్తాను అన్నారు.ఈ శరీరం శాశ్వతంకాదుకదా ఎప్పటికైనా పడిపోవలసిందేకదా,మాట తప్పిన నన్ను కాలుడు కత్తికో ఖండంగా నరకడా అని తన నిశ్చయాన్ని పద్యరూపంలో వ్యక్తం చేసారు.

పోతన తన జీవితంలో ఏనాడు భాగవతం నుంచి ఏమీ ఆశించలేదు.ఆయన భాగవత రచన పూర్తి చేసి ఒక పెట్టెలో పెట్టి పూజామందిరంలో రామచంద్రుని విగ్రహం వద్ద ఉంచి కుమారుడికి జాగ్రత్త చెప్పాడు.అంతే తప్ప ఆయన భాగవతం గురించి ఎవరికీ చెప్పలేదు. ఆయన గతించినా అది అలాగే పూజా మందిరంలో ఉంది.కుమారుడు కూడా వృద్ధుడై అనారోగ్యంతో తన శిష్యులకు తన తండ్రి చెప్పిన జాగర్తలు చెప్పాడు. ఆ పెట్టె నుంచి చెద పురుగులు బయటకు రావడం చూసి శిష్యులు దాన్ని తీసి చూస్తే ఆంధ్రీకరించిన భాగవతం బయటపడింది.అంత వారు దానిని మళ్లీ తాళపత్రాలలోకి ఎక్కించడంతో ప్రపంచానికి తెలిసింది. పోతన భాగవత ఆంధ్రీకరణలో సొంపైన పద్యాలతో రసవిందు కలిగించారు.ప్రతి పద్యం భగవంతుని స్తుతించడమో, ఆయన వైశిష్ట్యాన్ని వర్ణించడమో చేయడం విశేషం.అలాగే సంస్కృతంలో అర్ధంకాని భాగవతాన్ని చక్కని పదబంధాలతో కూర్చి పాఠకులకు మధురానుభూతి కలిగించారు.

యం.వి.రామారావు,8074129668

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com